జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 28 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 9

## బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి - ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, ఏప్రిల్27, ప్రజాజ్యోతి:** బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి, వాహనాల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. సోమవారం టేకులపల్లి మండల పరిధిలోని రాంపురం గ్రామపంచాయతీ పాత తండా గ్రామ సమీపంలో ఉన్న నిర్మిస్తున్న బ్రిడ్రి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

మిగతా 2 లో...



# రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి రూపొందించిన ప్రచార పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, సుస్థిర వ్యవసాయ విధానాల ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న "రైతు ముంగిట శాస్త్రవేత్తలు" కార్యక్రమం ఏప్రిల్ 27వ తేదీ నుంచి మే 24వ తేదీ వరకు జిల్లాలోని 23 మండలాల్లో నిర్వహించబడుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలు నేరుగా గ్రామాలకు వెళ్లి రైతులకు ఆధునిక , శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు తక్కువ యూరియాను వాడి సాగు ఖర్చులను తగ్గించుకోవడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, అవసరం మేరకే రసాయనాలను వినియోగించి ప్రకృతిని సంరక్షించడం, పంట మార్పిడిని పాటించడం ద్వారా సుస్థిర వ్యవసాయాన్ని కొనసాగించడం వంటి అంశాలపై

మిగతా 2 లో...

## దళారులకు చెక్ - ప్రతి గింజకు గ్యారంటీ ధర

- రైతులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే జారే
- దమ్మపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి శ్రీకారం



**దమ్మపేట, ఏప్రిల్.27(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. రైతులు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. సన్నరకం వరికి క్వింటాల్ కు రూ.500 బోనస్ అందిస్తామని చెప్పారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా సమీప కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాల్లో రైతులకు అన్ని సదుపాయాలు కల్పించబడతాయని, తూకం. చెల్లింపులు పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. దళారుల మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని రైతులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టి బాబు, మార్కెట్ సిబ్బంది, పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

### ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు

### జిల్లా కలెక్టర్ అంకిత్




2 లో...

## గ్యాంగ్ మ్యానే... పర్యవేక్షణాధికారా ..?

- బిల్లులు రావట్లేదంటూ.. నాసిరకం నిర్మాణాలా..?
- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు...పర్యవేక్షించని అధికారులు
- జాతీయ రహదారి నిర్మాణ పనులలో ఏం జరుగుతోంది...?



**అశ్వారావుపేట, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :** నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు నిధుల కేటాయింపులు జరుగుతున్న దానికి తగినట్లు పనులు జరగడం లేదని, ప్రజలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు రింగ్ రోడ్డు లో జరుగుతున్న రహదారి నిర్మాణ పనుల నాణ్యతపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ సరైన ప్రమాణాలు పాటించకుండా నాసిరకం మెటీరియల్ తో పనులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు బహిరంగగానే వినిపిస్తున్నాయి. నిర్మాణ పనులు పూర్తికాకముందే రోడ్లు పాడైపోతున్నయని ప్రజలు వాపోతున్నారు .

**గ్యాంగ్ మ్యానే.. పర్యవేక్షణాధికారా....?**

కోట్ల రూపాయల నిధులతో నిర్మితమవుతున్న జాతీయ రహదారి పనుల పర్యవేక్షణ కోసం గ్యాంగ్ మ్యాన్ ను కేటాయించటం

మిగతా 2 లో...

## రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



(మొదటి పేజీ తరువాయి... )

వివరంగా తెలియజేస్తారనీ, అదేవిధంగా మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేసి అధిక ఆదాయం పొందడం, సాగునీటిని ఆదా చేసి భావితరాలకు వనరులను అందించడం, సేంద్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందడం వంటి ముఖ్యమైన సూచనలు కూడా రైతులకు అందజేస్తారన్నారు, రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని శాస్త్రవేత్తల సూచనలు అమలు చేస్తే మెరుగైన దిగుబడులు సాధించడంతో పాటు ఆర్థికంగా బలపడగలరని కలెక్టర్ అంకిత్ తెలిపారు .సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త భరత్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి - ఎమ్మెల్యే కోరం

(మొదటి పేజీ తరువాయి... )

పనుల్లో జాప్యం చేయకుండా వేగంగా పనులు చేయాలన్నారు. నాణ్యత ప్రమానాలు పాటిస్తూ, ఎక్కువ కాలం మన్నిక ఉండేలా ప్రణాళిక ప్రకారం పనులు చేయాలని కాంట్రాక్టర్కు, అధికారులకు సూచించారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి అయితే రాంపురంకు వెళ్లేవాహన దారుల ప్రయాణాలకు ఇబ్బందులు తగ్గుతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై రాజేందర్, ఇల్లందు నియోజకవర్గం కాంగ్రెస్ కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా, మండల కాంగ్రెస్ నాయకులు ఇది గణేష్, రవి,సర్దార్,మాజీ ఎంపీటీసీ సరోజ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భద్రత తల్లిదండ్రుల బాధ్యత సీఐ తిరుపతి



**గుండాల మార్చి 27. ప్రజా జ్యోతి** చిన్నపిల్లల భద్రతపై తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని గుండాల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీపతి తిరుపతి అన్నారు. సోమవారం మండలంలోని పోతిరెడ్డిగూడెం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళలు చిన్నపిల్లల భద్రత,డ్రగ్స్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు.మహిళలపై జరుగుతున్నదాడులు వాటి నుంచి ఎలా భద్రత పొందాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న గృహహింస, లైంగిక దాడుల పై పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. మహిళలపై జరుగుతున్న సైబర్ దాడులు, మహిళలకు ఉన్న చట్టాలు రక్షణ గురించి వివరించారు పిల్లలు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలను తీసుకోకుండా చూడాలని కోరారు బాల్య వివాహాలు, బాలికలపై జరుగుతున్న వివిధ రకాల దాడులపై మహిళలకు అవగాహన కల్పించారు. పోలీసులు అనునిత్యం ప్రజల రక్షణ కోసం పని చేస్తున్నారని ఎలాంటి విషయాలైన పోలీసులతో పాల్పంచుకొని రక్షణ కల్పించుకోవాలన్నారు అందుబాటులో ఉంటూ అనునిత్యం ప్రజారక్షణ కోసం పని చేస్తున్నామని ఎలాంటి ఆపద వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు

# గ్యాంగ్ మ్యానే... పర్యవేక్షణాధికారా ..?





(మొదటి పేజీ తరువాయి... )

పలు విమర్శలకు తావిస్తోంది. బాధ్యతగా పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు గ్యాంగ్ మ్యాన్ ను పర్యవేక్షణకు పెట్టడం వెనుక ఉన్న రహస్యం ఏంటో అ శాఖ అధికారులకే తెలియాలి.

**సకాలంలో బిల్లులు చెల్లించకపోతే నాసిరకం నిర్మాణాలు చేస్తారా..**

సకాలంలో బిల్లులు రావట్లేదనే కారణంతో పనులను నాసిరకంగా చేపడుతున్నట్టు సమాచారం. దీనివల్ల పనుల నాణ్యతపై రాజీ పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత నాసిరకంగా జరుగుతున్న ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను పట్టించుకోవడం లేదన్న భావం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించాల్సిన అధికారులూ సరైన పర్యవేక్షణ చేయడం లేదని అందువలన కాంట్రాక్టర్లకు ఎలాంటి నియంత్రణ లేకుండా పోయిందని స్థానికులు చెబుతున్నారు. ప్రజాధనం వృథా అవుతోందని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించి పనుల నాణ్యతపై విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నాసిరకం పనులకు బాధ్యులైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి నిర్మాణ పనులను పరిశీలిస్తారా? లేక ఇదే నిర్లక్ష్యం కొనసాగుతుందా అన్నది... వేచి చూడాల్సి ఉంది. ఇదే విషయమై రహదారులు & భవనాల శాఖ సబ్ డివిజనల్ అధికారి ప్రకాష్ ను వివరణ కోరగా రహదారి నిర్మాణ పనులను నిబంధనల ప్రకారం చేస్తున్నామని, బిల్లులు రావట్లేదన్న సాకుతో నాసిరకంగా పనులు చేస్తే సహించేది లేదని, అలా చేయించట్లేదని తెలిపారు . వర్క్ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు అందుబాటులో లేకపోవడంతో గ్యాంగ్ మ్యాన్ ను పర్యవేక్షించడానికి పెట్టుకున్నామన్నారు .

## జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 27,(ప్రజా జ్యోతి)** జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా పరిస్థితులపై జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం సంబంధిత శాఖల అధికారులు,రీజినల్ మేనేజర్లు, ఏరియా మేనేజర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంధన సరఫరా వ్యవస్థలో ప్రస్తుత పరిస్థితిని సమీక్షించి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా విషయంలో ఎలాంటి సమస్యలు లేవని స్పష్టం చేశారు. అయితే కొన్ని ప్రాంతాల్లో రిటైల్ స్థాయిలో అపోహల కారణంగా అనవసర గందరగోళం ఏర్పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, ముందస్తు కొనుగోళ్లు చేయకుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో వరి కోత యంత్రాలు, రవాణా లారీలు, వ్యవసాయ యంత్రాలకు ఇంధన సరఫరాలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పెట్రోల్ బంక్పై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని, తాసిల్దారులు బంకుల రికార్డులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు.

ఇండెంట్ బుకింగ్ విధానాన్ని ముందుగానే సమర్థవంతంగా అమలు చేయాలని, అవసరమైన చోట ముందస్తు బుకింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అధిక మొత్తంలో డీజిల్ కొనుగోలు జరిగే అవకాశం ఉన్నందున అటువంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు.సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి వేదికల ద్వారా జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇటువంటి ప్రచారాల వల్ల ప్రజల్లో భయాందోళనలు ఏర్పడి అనవసరంగా ముందస్తు కొనుగోళ్లు జరుగుతున్నాయని, జిల్లాలో ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.

రిటైల్ అవుట్లెట్ల వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, పౌరసరఫరాల శాఖతో పాటు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వ్యవసాయ, పారిశ్రామిక అవసరాల పేరుతో అధిక మొత్తంలో డీజిల్ నిల్వ చేసి బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల స్టాక్ వివరాలను వెంటనే సమగ్ర నివేదిక రూపంలో సమర్పించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా జరిగే పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లు , రవాణాను అరికట్టవచ్చని తెలిపారు. రిటైల్ అవుట్లెట్లపై పౌరసరఫరాల శాఖతో కలిసి నిరంతర పర్యవేక్షణ అవసరమని అన్నారు . బ్లాక్ మార్కెట్ లేదా అక్రమ రవాణాలో పాల్గొనేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఇంధన కొరత తో మండలం వాహనదారుల ఇక్కట్లు

- రోడ్డు పై స్తంభించిన వాహనాలు



**అశ్వాపురం, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి పత్రిక** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రంగా నెలకొనడంతో ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. బంకుల్లో ఇంధనం అందుబాటులో లేకపోవడంతో ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు రోడ్లపైకి రావడమే కష్టంగా మారింది. డీజిల్ లేక లారీలు సహా ఇతర వాహనాలు బంకుల వద్దనే నిలిచిపోయాయి. మండలంలోని దాదాపు అన్ని పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం నాటికి అత్యవసర వాహనాలకు సైతం ఇంధనం దొరకక ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇంధన సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని, సమస్యను పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామ దేవతల,అంజన్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



**టేకులపల్లి,ఏప్రిల్27,ప్రజాజ్యోతి:** మండలంలోని దంతేల తండా గ్రామంలో భూలక్ష్మీ, మహాలక్ష్మీ గ్రామ నాభిశిల, నాగ దేవత,సహిత బొడ్రాయి, ఆంజనేయ స్వామి విగ్రహాల త్రయాహినక ప్రతిష్ఠాపన పూజ, హోమంలో భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదా లను స్వీకరించారు.పురోహి తులు అజయ్ సాయి చక్రి,తన సహచర పురోహితులతో ప్రత్యేక పూజలు చేసిన,అనంతరం గ్రామంలో శోభాయాత్రను నిర్వహించారు.దేవతా మూర్తులకు జలాధివాసం జరుపగా,భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం మంత్రోచ్ఛరణలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డారు... పదవులు పొందారు

- ముత్తయ్య, ఖదీర్ లకు సన్మానం






**గుండాల మార్చి 27. ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీకి ఇటీవల ఎంపికైన తుంబోయిన ముత్తయ్య, ఎస్.కె ఖదీర్ లను పలువురు ఘనంగా సన్మానించారు సోమవారం మండల కేంద్రంలో వాంకుడు బికోజి అధ్యక్ష తన కాంగ్రెస్ పార్టీ. నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు వ్యాపారస్తులు గ్రామస్తులు సర్పంచులు వారి ఇరువురిని ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ఈనెల 13న జరిగిన జిల్లా కమిటీలో పొంబోయిన ముత్తయ్యను ఉపాధ్యక్షులుగా, ఎస్.కె ఖదీర్ ను కార్యదర్శిగా జిల్లా కమిటీ లోకి తీసుకున్నారు దీంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపడంతో పాటు వారి ఇరువురిని సన్మానించారు, ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వారి ఉద్దేశించి మాట్లాడారు పార్టీ నిర్మాణానికి కట్టుబడి కష్టపడి పనిచేసిన ఫలితం పదవులు దక్కాయని ఈ పదవులను ప్రజల సమస్యలు పరిష్కరించడానికి మండలం అభివృద్ధికి పునాదులు వేయాలని కోరారు ముత్తయ్య, ఖదీర్ లు మాట్లాడుతూ తమతోపాటు కార్యకర్తలు కష్టపడి పనిచేయడం వల్లనే కాంగ్రెస్ పార్టీ గుర్తించి జిల్లా కమిటీలకు తీసుకుందని ఈ ఫలితం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయడం వల్లనేనని గుర్తింపు దక్కిందన్నారు కాంగ్రెస్ పార్టీ తమపై పెట్టిన బాధ్యతను నెరవేరుస్తామని ఇక ముందు పార్టీ అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తామన్నారుఇక ముందు మండల అభివృద్ధికి తమవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త మానాల వెంకటేశ్వర్లు, మాడే మంగయ్య, సిపిఐ నాయకులు వాగబోయిన ,రమేష్, టిడిపి నాయకులు తోలం సాంబయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాసారపు తిరుపతి, సర్పంచులు ఈసం సంజీవరావు ఢిల్లీ వసంతరావు. ఈసం సుమలత ,కాంగ్రెస్ నాయకులు ఓకే బుచ్చయ్య, అబ్దుల్ నవి, కాసిం, మాజీ ఎంపీపీ పద్మ గ్రామస్తులు షాబీర్, బత్తిని సాయన్న, తవిడిశెట్టి నాగరాజు, మానాల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రజలకు అండగా ఉచిత హెల్త్ క్యాంప్




**కొత్తగూడెం / కలెక్టరేట్, ఏప్రిల్ 27 ( ప్రజాజ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృతి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు విచ్చేసిన ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. శేఖరం బంజర వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజలకు తక్షణ సహాయకారిగా నిలిచింది. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో దూర ప్రాంతాల నుంచి వచ్చిన వృద్ధులు, మహిళలు అలసటతో ఇబ్బందులకు ఎదుర్కొనే వారికి అందుబాటులో ఉండేందుకు ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఉచిత హెల్ప్ క్యాంప్ నందు సూపర్‌వైజర్ శంకుంతల, ఏఎన్ఎం రోజా , ఆశా కార్యకర్త శ్రీలత సేవలందిస్తూ అవసరమైన టాబ్లెట్లు ప్రజలకు అందజేశారు. అలాగే డీహైడ్రేషన్ నివారణకు ఓఆర్ఎస్ (ఓఆర్ఎస్ ) ప్యాకెట్లు పంపిణీ చేయడం విశేషం. అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఈ సేవలను వినియోగించుకుని ఊరట పొందారు. గ్రీవెన్స్ హాల్ సమీపంలో నిర్వహించిన ఈ ఉచిత హెల్త్ క్యాంప్‌పై ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ ఇలాంటి సేవలు నిరంతరం కొనసాగించాలని కోరారు. ప్రజలకు దగ్గరగా ఆరోగ్య సేవలు అందించిన ఈ ప్రయత్నం అభినందనీయం అని పలువురు పేర్కొన్నారు.

## గులాబీ పార్టీ 26వ వార్షి కోత్సవ వేడుకలు



**టేకులపల్లి,ఏప్రిల్27, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోని గులాబీ పార్టీ కార్యాలయంలో పార్టీ 26వ వార్షికోత్సవాని పురస్కరించు కొని టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మర్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం జెండాను ఆవిష్కరించి జై తెలంగాణ,జై కేసీఆర్ అంటూని నాదాలు చేశారు. అనంతరం ప్రజల కు పార్టీ కార్యకర్తలకు మిఠాయిలు, ఫ్రూట్స్ పంచి పెట్టారు. ఈ సందర్భం గా మండల అధ్యక్షుడు బొమ్మర్ల వరప్రసాద్ మాట్లాడుతూ 2001 ఏప్రిల్ 27న తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం మహానేత కేసీఆర్ ఈ పార్టీని స్థాపించారని ఆయన కొనియాడారు.లక్షలాది మంది ప్రాణత్యాగాలు, పోరాటాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఆయన అన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో బిఆర్ఎస్ పాత్ర అద్వితీయమని వరప్రసాద్ పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ఆదర్శంగా నిలిచాయని ఆయన తెలిపారు.మౌలిక సదుపాయాల కల్పనలో బిఆర్ఎస్ పాలన మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్,జిల్లా నాయకులు భూక్య దల్సింగ్ నాయక్, ఉద్యమకారులు తేజావత్ రవి,కుమ్మరి కిరణ్ కుమార్ భూక్యా లాలు నాయక్, మహిళా మండల అధ్యక్షురాలు ఆమడ రేణుక నాగభూషణం,యూత్ వంశీ నాయక్,మాజీ కోఆప్షన్ సభ్యులు మౌలానా సాహెబ్ టేకులపల్లి ఉపసర్పంచి అనంతల వసంత,మాజీ ఎంపీటీసీ అప్పారావు,జిల్లా నాయకులు బానోత్ రామ, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల బంద్ విజయవంతం

**దుమ్ముగూడెం టౌన్, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి ,** రాష్ట్రవ్యాప్త ఎరువుల దుకాణాల బంద్‌లో భాగంగా సోమవారం దుమ్ముగూడెం మండలంలో ఎరువుల దుకాణాల బంద్ నిర్వహించారు. ఎరువుల కంపెనీలు మందుకట్టలకు లింకులు లేకుండా మందు కట్టలు ఎఫ్‌వోఎల్ పద్ధతి ద్వారా ఇవ్వాలనే డిమాండ్‌తో ఈ బంద్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణాల సంఘం మండల అధ్యక్షులు పాలడుగు శివరామకృష్ణ, వాకచర్ల బుజ్జితో పాటు వివిధ ఎరువులు దుకాణదారులు పాల్గొన్నారు.



## యుద్ధం పేరుతో డీజిల్ పెట్రోల్ కొరతను సృష్టిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- కొమరం శాంతయ్య



**గుండాల మార్చి 27 ప్రజా జ్యోతి.** యుద్ధం పేరుతో డీజిల్ పెట్రోల్ కొడతాను సృష్టిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మాస్ లైన్ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య డిమాండ్ చేశారు సోమవారం ఆయన పేరుతో ప్రకటన విడుదల చేశారు. అమెరికా ఇరాన్ యుద్ధ వాతావరణాన్ని దృ ష్టిలో పెట్టుకొని బంకు యజమానులు డీజి ల్ కొరతనుది పెట్రోల్ కొరతను సృష్టిస్తున్నారని దీని కారణంగా ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని బంకు యాజమాన్యంపై అధికారు లు చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలో ఉన్న మంత్రులు స్పందించి డిజిల్ పెట్రోల్ కొరతను పరిష్కరించాలని కోరారు, బంకులలో డీజిల్ పెట్రోల్ ఉన్నప్పటికీ కృత్తిమ కొరత సృష్టిస్తున్నారని అధికారులు స్పందించి కొరతను నివారించాలన్నారు.

## రెండో విడత జనాభా గణన శిక్షణ ప్రారంభం

**టేకులపల్లి,ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:** టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులోని రైతు వేదికలో సోమవారం రెండో విడత జనాభా గణన శిక్షణ కార్యక్రమాన్ని మండల రెవెన్యూ అధికారి ఎల్. వీరభద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ వీరభద్రం మాట్లాడుతూ జనాభా గణన అనేది దేశ ప్రగతికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని అన్నారు.ఇందులో పాల్గొనే ప్రతి సూపర్వైజర్, ఎన్యుమరేటర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.క్షేత్రస్థాయి లో వివరాల సేకరణ చేసేటప్పుడు తప్పులు దొర్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారికి అయన సూచించారు.ప్రజల నుంచి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని ఆయన కోరారు. ఫీల్డ్ ట్రైనర్లు బాబురావు,శాస్త్రిలు శిక్షకులుగా వ్యవహరిస్తూ అని ఆయన తెలిపారు.గణన సమయంలో అనుసరించాల్సిన పద్ధతులు,సాంకేతిక అంశాలపై అభ్యర్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు అని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా 98 మందిని ఈ గణన ప్రక్రియ కోసం ఎంపిక చేయగా, మొదటి విడతలో ఇప్పటికే 49 మందికి శిక్షణ పూర్తి చేశారుఅని ఆయన తెలిపారు. తాజాగా మిగిలిన 49 మందికి సోమవారం నుంచి మూడు రోజుల పాటు (ఏప్రిల్ 27, 28, 29 తేదీల్లో) శిక్షణ ఇవ్వనున్నారు అని ఆయన తెలిపారు.శిక్షణ పొందుతున్న వారికి తహసీల్దార్ ఎల్. వీరభద్రం అవసరమైన కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,శిక్షణ పొందుతున్న సిబ్బంది పాల్గొన్నారు.



## డిజిల్ పెట్రోల్ కొరతను పరిష్కరించాలి

- పరిష్క రవి



**గుండాల మార్చి 27 ప్రజా జ్యోతి** గత మూడు నాలుగు రోజుల నుండి పెట్రోల్ కొరత తో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెట్రోల్ కొరతను వెంటనే పరిష్కరించాలని పివైఎల్ జిల్లా కార్యదర్శి పరిష్క రవి పేర్కొన్నారు. సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు, జిల్లాలో పౌరసరపర అధికారులు డీజిల్ పెట్రోల్ కు ఎలాంటి కొరత లేవని వాహనా దారులు ప్రయాణికులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రకటిస్తూనప్పటికీ జిల్లాలోని బంకులలో తీవ్ర డీజిల్ పెట్రోల్ కొరత ఏర్పడిందని తద్వారా ప్రయాణికులు వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు, ఇప్పటికైనా పౌరసర శాఖ అధికారుల స్పందించి కొరతను నివారించాలన్నారు పెట్రోల్ డీజిల్ నిల్వలను ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి ):** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను సోమవారం మండల పరిధిలోని సారపాకలో పట్టణ కమిటీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సారపాక ప్రధాన కూడలిలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు కొనకంచి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడి తెలంగాణ సాధించిన పార్టీగా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. భారత దేశ రాజకీయాల్లో మార్పు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, బీఆర్ఎస్ వార్డుమెంబర్లు, యువజన, మహిళా నాయకులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు, ఉద్యమనాయకులు పాల్గొన్నారు.

## ఇల్లందులో ఎరువుల వ్యాపారుల బంద్




**ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం సంపూర్ణ బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సోమసుందర్, మండల అధ్యక్షులు పొద్దుటూరి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ఫెర్టిలైజర్ కంపెనీలు డీలర్ల పై అదనపు భారాన్ని మోపుతున్నాయని కంపెనీలు డీలర్లకు ఇచ్చే సామానుకు లింకు ప్రొడక్టులు ముడి పెడుతున్నాయన్నారు. అదేవిధంగా రవాణా చార్జీలు అదనంగా మోపుతున్నారని డీలర్లకు కమిషన్ పెంచడం లేదని అందువల్ల బంద్ పాటిస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి తమకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు నారాయణ దాసు లాహోటి, ఆంజనేయులు, ఉపేందర్, పవన్ లోయా, మెట్ల కృష్ణ, రాజేష్, యుగేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చలకు పిలవకపోతే కార్మిక ఆగ్రహానికి ఐటీసీ గురికాక తప్పదు

- కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ హెచ్చరిక



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):** కార్మిక సమస్యలపై ఐటీసీ యాజమాన్యం చర్చలకు పిలవకపోతే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని కాంట్రా క్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో–కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఎండీ.యాకూబ్‌పాషా, బల్లెం నాగయ్యలు హెచ్చరించారు. సోమవారం 33వ రోజుకు రిలేనిరాహారదీక్షలు చేరుకోవడంతో దీక్షలకు బీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కొండారెడ్డిలతో పాటు ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి మద్దతు పలికి కార్మికులకు అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ కార్మికులు తమ సమస్యలను దీక్షల రూపంలో యాజమాన్యానికి తెలియజేస్తుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ కార్మికుల పోరాటాన్ని యాజమాన్యం పట్టించుకోవడంలేదని, ఇప్పటికే సమైక్య వైఖరితో కాంట్రాక్టు కార్మికులు సిద్ధంగా ఉన్నారని... రాబోయే రోజుల్లో పోరాటం ఉధృతం కానుందని హెచ్చరించారు. దీక్షలో సందిపాము బాబు, బోనం నాగిరెడ్డి, రేగుమూడి రాంబాబు, పొడుపూరి రాజు, దార్ల కవిత, కందాల వెంకటరెడ్డి, చుక్కపల్లి బాలా జీ, మేకల శేషమ్మ, కోడూరి శ్రీనివాస రావు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవం



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి,** భద్రాచలంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ 26 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ జెండా ఆవిష్కరణ నిర్వహింఆరు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కలిఇస పోరాడి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా పరజలను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ, కోటగిరి ప్రబోద్‌కుమార్, రేపాక పూర్ణ, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెకె కాలనీ లోని బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో ఉద్యమ నాయకుడు సిలివేరు సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కౌన్సిలర్లు దండు సారయ్య, పింగళి అ నూహ్య, మాజీ కౌన్సిలర్లు కటకం ప ద్మావతి, తోట లలితా శారద, వాంకుడోత్ తార, నాయకులు పరుచూరి వెం కటేశ్వర్లు, గిన్నారపు రాజేష్, పాబోలు మణికిరణ్, బొడ్డుపల్లి సతీష్, సిరిమల్లె రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**దిండిగల ఆధ్వర్యంలో...** తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను దిండిగల రాజేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ 60 ఏళ్ల గోసలు తీర్చడానికి కేసీఆర్ నాయకత్వంలో 2001, ఏప్రిల్ 27న హైదరాబాద్ జలదృశ్యంలో ప్రారంభమైన ఉద్యమ పార్టీ 14 సంవత్సరాల అవిశ్రాంత పోరాటంతో ప్రాణాలను బలంగా పెట్టి రాష్ట్రాన్ని కెసిఆర్ నాయకత్వంలో సాధించడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రభాగాన నిలిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కుతుందని తెలిపారు. కెసిఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమం జోడు గుర్రాల మాదిరిగా పరిగెత్తి ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మరల రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని, మరో మారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం చేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు ఎస్ రంగనాథ్, మున్సిపల్ కౌన్సిలర్లు దండు సారయ్య, పింగళి అనూహ్య, నాయకులు శీలం రమేష్, అబ్దుల్ నభీ, బావు సింగ్, ఖమ్మంపాటి రేణుక, దాస్యం ప్రమోద్ కుమార్, కటకం పద్మావతి, వసంతరావు, శ్రీను, రాజేష్, ఉపేందర్, లలిత్ పాసి, చిన్నారి, నాగరాజు, సువర్ణపాక సత్యనారాయణ, శంకర్, బండారు వెంకన్న, బండారు శ్రీను, గడ్డి శ్రీను, ఇమ్రాన్, కుంట నవాబ్, కొక్కు సరిత, సామల రవితేజ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మండల పార్టీ ఆధ్వర్యంలో ...** బిఆర్ఎస్ ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కరెంట్ ఆఫీస్ సమీపంలో శ్రీరామ్ రమేష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నమ్మి మోసపోయారని, రానున్న ఎన్నికల్లో మరల రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యెర్రా కామేష్ జన్మదినం సందర్భంగా అన్నదానం



**కొత్తగూడెం, ఏప్రిల్ 27 ( ప్రజాజ్యోతి )** జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాల్లో యాచకులకు అన్నదానం చేపట్టినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే ధైర్యం ఉన్న ప్రశ్నించే గొంతుకగా యెర్రా కామేష్ ఎదిగారని అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనా విధానంతో సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేస్తూ బహుజన నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేసి సేవాభావం చాటుకున్నారని, క్రీడాకారులను ప్రోత్సహించడంలోనూ ముందుంటారని తెలిపారు. పేదలకు న్యాయసహాయం అందిస్తూ బహుజన వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. యెర్రా కామేష్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ రాజకీయాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని భవిష్యత్తులో ప్రజాప్రతినిధిగా ఎదిగి ప్రాంతానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్, వినయ్, నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవికుమార్, బంటు నరేందర్, సోనూ తదితరులు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా జరిగే ర్యాలీని, సభను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి

**భద్రాచలం టౌన్ , ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి ,** కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకవర్గాలకు కనువిప్పు కలిగేలా కార్మికులు కర్షకులు ఐక్యంగా మేడే ఉత్సవాలను నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ పట్టణ స్థాయి జనరల్ బాడీ సమావేశం వై వెంకట రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 140 ఏళ్ల క్రితం అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం జరిగిన నిరసన ర్యాలీపై ప్రభుత్వం జరిపిన దమనకాండ ఫలితంగా ప్రాణాలు కోల్పోయిన కార్మికుల రక్తం నుండి పుట్టినది ఎర్ర జెండా అని ఆ జెండా నీడలోనే కార్మికుల హక్కులు సాధించబడ్డాయని అన్నారు. అనేక పోరాటాలు ఉద్యమాలు ఫలితంగా సాధించుకున్న హక్కులను నేడు దేశాన్ని పాలిస్తున్న పాలకులు కాలరాస్తున్నారని ఆ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు సమస్త ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. నేడు దేశంలో పెట్టుబడిదారులే రాజకీయ నాయకులుగా చలామణి అవుతూ ప్రభుత్వాలను శాసిస్తున్నారని, పెట్టుబడి దారుల ప్రయోజనాలకు అనుగుణంగా శాసనాలు చేయబడుతున్నాయని దుయ్యబట్టారు. నాటి మేడి అమరవీరుల స్ఫూర్తితో పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్పొరేట్ పెట్టుబడిదారుల విధానాలకు వ్యతిరేకంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం 'మే డే' వాడవాడలా పెద్ద సంఖ్యలో కార్మికులు కర్షకులు ప్రజలు పాల్గొని పాలకవర్గాలకు కనువిప్పు జరిగేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా సిపిఎం కార్యాలయంలో జరిగే సభను ర్యాలీని జయప్రదం చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, యు జ్యోతి, ఎన్ నాగరాజు, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస్, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్ , కొలగాని రమేష్, డి. రాఘవయ్య, 20వ వార్డు మెంబర్ ఇరప అనసూయ, ఎస్ డి ఫిరోజ్ ఏ.రత్నం, భూపేంద్ర, జోన్ కన్వీనర్ డి రామకృష్ణ శాఖా కార్యదర్శులు ఎస్. వేణు, కాకా రమణ, వై పూర్ణిమ, రమాదేవి, పిల్లా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో పెట్రోల్ కష్టాలు...







- “నో స్టాక్” బోర్డులతో బంకులు వెలవెల...
- కిలోమీటర్ల మేర వాహనాల బారులు
- అధికారుల ప్రకటనలకు భిన్నంగా క్షేత్ర స్థాయి పరిస్థితి

**పాల్వంచ, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని అధికారులు వరుస ప్రకటనలు చేస్తున్నప్పటికీ, పాల్వంచ పట్టణంలో మాత్రం పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. “వదంతులు నమ్మొద్దు... జిల్లాలో ఇంధన కొరత లేదు” అని అధికారులు చెబుతుండగా, క్షేత్రస్థాయిలో మాత్రం ప్రజలు తీవ్ర ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు.

### »» నో పెట్రోల్, నో డీజిల్

పట్టణంలోని ప్రధాన పెట్రోల్ బంకులన్నింటి వద్ద దాదాపు “నో స్టాక్”, “నో పెట్రోల్”, “నో డీజిల్” బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్ని బంకులు పూర్తిగా మూతపడగా, మరికొన్ని బంకుల్లో పరిమితంగా మాత్రమే ఇంధనం విక్రయిస్తున్నారు. కనీసం ఒక్క లీటర్ పెట్రోల్ అయిన దొరకకపోదా అని వాహనదారులు పెద్ద ఎత్తున పెట్రోల్ బ్యాంకులకి చేరుకుంటుండటంతో కిలోమీటర్ల మేర వాహనాల క్యూలు కనిపిస్తున్నాయి.

### »» గంటల కొద్ది నిరీక్షణ

ఉదయం నుంచే కార్లు, బైకులు, ఆటోలు, ట్రాక్టర్లు, లారీలు బంకుల ముందు బారులు తీరుతుండగా, చాలామంది గంటల తరబడి వేచి చూసిన తర్వాత కూడా ఖాళీ చేతులతోనే వెనుదిరగాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### »» ఉద్యోగులు, రైతులు, ఆటో డ్రైవర్లకు తీవ్ర ఇబ్బందులు

ఇంధన కొరత ప్రభావం సాధారణ ప్రజల జీవనంపై తీవ్రంగా పడుతోంది. ఉద్యోగులు కార్యాలయాలకు, విద్యార్థులు విద్యాసంస్థలకు సమయానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఆటో డ్రైవర్లు రోజువారీ ఆదాయం కోల్పోతుండగా, సరుకు రవాణా కూడా ప్రభావితమవుతోంది.

### »» అయోమయం లో రైతులు

ఇక వ్యవసాయ రంగంపై పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ప్రస్తుతం వరి కోతల సీజన్ కొనసాగుతుండటంతో కోత యంత్రాలు, ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలకు డీజిల్ అత్యవసరంగా అవసరమవుతోంది. అయితే బంకుల్లో డీజిల్ అందుబాటులో లేకపోవడంతో అనేక ప్రాంతాల్లో కోత పనులు నిలిచిపోయినట్లు రైతులు చెబుతున్నారు. దీంతో పంట నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### »» భయాందోళనలతో ముందస్తు నిల్వలు

సోషల్ మీడియాలో వస్తున్న ఇంధన కొరత వార్తలు ప్రజల్లో మరింత భయాందోళనలు పెంచుతున్నాయి. “రేపు పూర్తిగా స్టాక్ ఉండకపోవచ్చు” అన్న అనుమానంతో చాలామంది అవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో డిమాండ్ ఒక్కసారిగా పెరిగి పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతోంది.

### »» అధికారుల ప్రకటనలు – నేలమీద వాస్తవ పరిస్థితులు

అధికారులు మాత్రం “ఇంధన కొరత లేదు... ప్రజలు వదంతులు నమ్మవద్దు” అంటూ ప్రకటనలు విడుదల చేస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మాత్రం ఆ ప్రకటనలకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

### »» కొరత లేకపోతే బందు ఎందుకు ..?

కొంతమంది వాహనదారులు మాట్లాడుతూ, “కొరత లేకపోతే బంకుల వద్ద ఎందుకు కిలోమీటర్ల క్యూలు కనిపిస్తున్నాయి? ఎందుకు నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు?” అంటూ ప్రశ్నిస్తున్నారు.

### »» సరఫరా వ్యవస్థపై అనుమానాలు

ప్రజల ప్రకారం ఆయిల్ కంపెనీల నుంచి సరఫరా వచ్చినా, రిటైల్ స్థాయిలో సరైన పంపిణీ జరగకపోవడం, నిల్వల నిర్వహణలో లోపాలు ఉండడం వల్ల ఈ పరిస్థితి తలెత్తుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు బంక్ యజమానులు పరిమితంగా మాత్రమే ఇంధనం విక్రయిస్తుండగా, మరికొందరు పూర్తిగా అమ్మకాలు నిలిపివేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### »» క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలని డిమాండ్

పాల్వంచలో నెలకొన్న పరిస్థితులపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్రతి పెట్రోల్ బంక్‌లో నిల్వలు, సరఫరా పరిస్థితులపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బంకుల వద్ద పారదర్శక విధానం అమలు చేసి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కోరుతున్నారు.

### »» నిత్యావసరాలపై ప్రభావం

ఇంధన సమస్య మరికొన్ని రోజులు కొనసాగితే రవాణా వ్యవస్థ, వ్యవసాయ పనులు, నిత్యావసర సరుకుల సరఫరాపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని సాధారణ పరిస్థితులను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

## మహాకుంభాభిషేక మహోత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన ఎమ్మెల్యే జారె



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మే 1 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్న మహా కుంభాభిషేక మహోత్సవాలకు ప్రస్తుతం ముమ్మర ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. మహా కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వసతి, వాహన పార్కింగ్, భద్రత వంటి అంశాలపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రతిరోజూ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. జిల్లా నలుమూలలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. మహోత్సవాలకు ప్రముఖులను ఆహ్వానించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఆహ్వాన పత్రికలు అందజేస్తున్నారు. ప్రతి ఇంటికీ చేరేలా డోర్ టు డోర్ ఆహ్వాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌ను కలిసి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆహ్వాన పత్రిక అందజేశారు. మహా కుంభాభిషేక మహోత్సవాలకు విచ్చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ సభ్యుడు బొంకూరు సురేష్, ఆలయ చైర్మన్ పాకాల వెంకటరమణ, కాంగ్రెస్ నాయకుడు పర్సా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదన సందేశంతో ఆకట్టుకున్న నైనిక రజువా





**కొత్తగూడెం, ఏప్రిల్ 27 ( ప్రజాజ్యోతి )** పర్యావరణ పరిరక్షణకు చిన్న వయసులోనే పెద్ద సందేశం అందిస్తూ చిన్నారి నైనిక రాజువా ఆదివారం ప్రత్యేకంగా నిలిచింది. పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు తులసి మొక్కలను అందజేసి పచ్చదనం ప్రాముఖ్యతను చాటి చెప్పింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఇస్కాన్ మోటివేషనల్ స్పీకర్ కీర్తి రాజదాసు ప్రభుజీ, అరుణాచల స్వామీజీ, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, వనవాసి కళ్యాణ పరిషత్ సహ మహిళా ప్రముఖ పెద్దాడు ఆశాలత చిన్నారి చేసిన ఈ వినూత్న కార్యక్రమాన్ని అభినందించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించవచ్చని చిన్నారి నైనిక రాజువా తెలిపింది. తులసి మొక్కలకు ఆధ్యాత్మిక, వైద్యపరమైన ప్రాధాన్యం ఉన్నందున ప్రతి ఇంట్లో వాటిని పెంచాలని సూచించింది. చిన్న వయసులోనే పర్యావరణంపై చైతన్యం కల్పించే కార్యక్రమాలు చేపడుతున్న నైనిక రాజువా ప్రయత్నాన్ని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి తులసి మొక్కల పంపిణీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమం

**పాల్వంచ, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో జగన్నాధపురం గ్రామంలో మహిళలు మరియు పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లల రోజువారీ కార్యకలాపాలను గమనిస్తూ, చెడు అలవాట్లకు



దూరంగా ఉండేలా చూసుకోవాలని, ముఖ్యంగా మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు తమపై జరుగుతున్న నేరాలపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సంఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే తగిన రక్షణ మరియు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్, రూరల్ ఎస్ఐ సురేష్, జగన్నాధపురం సర్పంచ్ మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు

## పెట్రోల్, డీజిల్ కొరత లేదన్న కేంద్రం మాటలు అబద్ధం



**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 27 ( ప్రజాజ్యోతి )** జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరతపై రేగళ్లపాడు పెద్దతండా సర్పంచ్ లావుడ్యా పూర్ణ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. బంకుల వద్ద కిలోమీటర్ల మేర క్యూలైన్లు కనిపిస్తున్నా, కొరత లేదని చెప్పడం పచ్చి అబద్ధమని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఇంధన సరఫరాను సక్రమంగా నిర్వహించడంలో కేంద్రం విఫలమైందని మండిపడ్డారు. పెట్రోల్ లేక ప్రజల ప్రయాణాలు, డీజిల్ లేక రైతుల పనులు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో పరిస్థితి దారుణంగా ఉందని నిల్వలు లేవా లేదా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారా అని ప్రశ్నించారు. బంకుల వద్ద గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోందని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అబద్ధపు ప్రచారాలు మాని వెంటనే ఇంధన సరఫరా సాధారణం చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. లేదంటే బాధితులతో కలిసి ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

## పెట్రోల్ బంకులలో నో స్టాక్...

- పెట్రోల్ డీజిల్ కొరత వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు...
- కొరత వదంతుల నేపథ్యంలో ఊపు అందుకున్న బ్లాక్ మార్కెట్..
- కొరత లేదంటున్న అధికారులు...



**టేకులపల్లి,ఏప్రిల్27,ప్రజాజ్యోతి:** పెట్రోల్ డీజిల్ కొరత నేపథ్యంలో బ్లాక్ మార్కెట్ దందా ఉప్పందుకుంది గత రెండు రోజుల నుండి టేకులపల్లి మండల వ్యాప్తంగా ప్రజలు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు బంకులలో పెట్రోల్, డీజిల్ లేక నో స్టాక్ బోర్డులు దర్శనం ఇవ్వడంతో రైతులు వ్యవసాయదారులకు ఇబ్బంది తప్పడం లేదు కొరత నేపథ్యంలో అధికారులు కొరత లేదని చెప్తున్నప్పటికీ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు దీని దృశ్య బంకులలో డీజిల్ పెట్రోల్ నిల్వలు ఉండే విధంగా చర్యలు తీసుకొని వాహనదారులకు ప్రయాణికులకు అసౌకర్యాలు కలగకుండా చూడాలని ప్రజలు వాపోతున్నారు దీనిని అదునుగా చేసుకొని కొంతమంది పెట్రోల్ డీజిల్ పై బ్లాక్ తెర లేపుతున్నారు, అధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## దమ్మపేటలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం





- కేసీఆర్ నేతృత్వాన్ని స్మరించిన బీఆర్ఎస్ నాయకులు
- జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్

**దమ్మపేట, ఏప్రిల్.27(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ముందుగా తెలంగాణ అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మండల అధ్యక్షులు దొడ్డా రమేష్, ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసు బాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. తదుపరి సర్పంచులు, వార్డు సభ్యులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దొడ్డా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక గులాబీ జెండా అని, అలుపెరుగని పోరాటంతో రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి దిశగా నడిపించిన నాయకత్వం కేసీఆర్ కే సాధ్యమైనదని పేర్కొన్నారు. దశాబ్దాల స్వరాష్ట్ర పోరాటాలకు ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందన్నారు. పార్టీ శ్రేణులందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, నియోజకవర్గ నాయకులు సోయ్యం వీరభద్రం, పార్టీ పెద్దలు అంకత ఉమ మహేశ్వరావు, నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు, సర్పంచులు కొమరం సుశీల, యట్ల రామదాసు, ఎలిగొటి మహేష్, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, మండల నాయకులు బేక్కం వెంకటేశ్వరావు, అబ్దుల్ జిన్న, సోడెం గంగరాజు, కృష్ణ, కోర్స వెంకటేశ్వరావు, బీసీ సంఘం మండల నాయకులు తాళ్ల వెంకటేశ్వరావు, పాకనాటి శ్రీను, కార్మిక సంఘం మండల అధ్యక్షులు గాజుబోయిన శ్రీనివాసరావు (ఆటో), ఎస్సీ సెల్ నాయకులు మద్దెల పుల్లారావు, వార్డు సభ్యులు భవాని కృష్ణ, ఉయ్యాల లక్ష్మీనారాయణ, దారా రాము, రూప రాంబాబు, కొండముచ్చు నాగరాజు, తోగర్త సురేష్, పాస్యం ప్రసాద్, గుల్ల రాంబాబు, సున్నం నరేందర్, మడిపల్లి పోలయ్య, వెంకన్న, దండాబత్తుల కాంతారావు, చిన్నబాబు, తోగర్త వెంకటేశ్వరావు, రాఘవ, గోకవరపు పుల్లారావు, సిద్దిని ప్రసాద్, బుద్ధా జంగాలు, లక్ష్మీనారాయణ, మిడత లక్ష్మీనారాయణ, వీర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పలు గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ
- కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం





**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో మండల పరిధిలోని పలు గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ అభివృద్ధికి పునాది వేసిన పార్టీ అని అన్నారు. రైతు, పేద, మహిళల సంక్షేమమే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, సాగునీరు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలులో పార్టీ ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముకలని, వారి కృషితోనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశయాల సాధన కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరరావు, భారత రాంబాబు, సర్పంచ్ కారం శివ, ఉపసర్పంచ్ నర్సారెడ్డి, చల్లా రాంబాబు, భూపతి నరసింహారావు, మామిళ్ళపల్లి లక్ష్మణరావు, మామిళ్ళపల్లి రామారావు, పెద్ద గౌండ్ల పుల్లారావు, బాణావతే వెంకన్న, పానుగంటి రాఘవులు, కొండేటి నరసింహారావు, బాణావతి కృష్ణ, చల్లా రమేష్, రుంజ శ్రీను, పరస మాధవ, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వరావు, నసరుద్దీన్, వ్యాసాలు వెంకటేశ్వర్లు, షర్ఫుద్దీన్, యాదాల జమలయ్య, లాకావత్ వెంకటేశ్వర్లు, ఓరుగంటి హుస్సేన్, బిక్షం, బత్తుల వెంకట్రావు, భూక్య బాలాజీ, సడియం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జై బీఆర్ఎస్, జై కేసీఆర్ నినాదాలతో ఉత్సాహ వాతావరణం నెలకొల్పారు.

## పెండింగ్ ఫీజులు విడుదల చేయకపోతే సర్కార్ కు సెగ తప్పదు: ఏఐఎస్ఎఫ్ హెచ్చరిక

- ఏప్రిల్ 28న సీఎం నివాసానికి విద్యార్థుల భారీ పాదయాత్ర.
- పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద పోస్టర్ ఆవిష్కరణ.

**పాల్వంచ, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆందోళనకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ (అటానమస్) కళాశాల గేట్ వద్ద సోమవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు గోడపత్రికను ఆవిష్కరించారు.

**సర్కార్ తీరుపై జిల్లా కార్యదర్శి ఆగ్రహం**

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. సంవత్సరాలుగా స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫీజులు చెల్లించకపోవడంతో కొన్ని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని, దీనివల్ల పైచదువులు మరియు ఉద్యోగావకాశాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



**మార్పు కోరి తెచ్చుకున్న ప్రభుత్వం కూడా అదే బాటలో**

గత ప్రభుత్వ విధానాలపై అసంతృప్తితో మార్పు కోసం ప్రస్తుత ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పటికీ, అదే విధానాలు కొనసాగడం నిరాశ కలిగిస్తోందని అజిత్ విమర్శించారు. ఎన్నికల హామీలను విస్మరిస్తే గత ప్రభుత్వానికి ఎదురైన పరిస్థితులే ప్రస్తుత ప్రభుత్వానికీ ఎదురవుతాయని హెచ్చరించారు.

**ఏప్రిల్ 28న 'చలో సీఎం నివాసం' పాదయాత్ర**

తమ డిమాండ్ల సాధనకై ఏప్రిల్ 28న హైదరాబాద్ లోని నారాయణగూడ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి నివాసం వరకు భారీ పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల నుంచి విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ప్రధాన డిమాండ్లు**

★ పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలి

★ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణం చెల్లించాలి

★ కాలేజీల్లో నిలిపివేసిన విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెంటనే విడుదల చేయాలి

★ భవిష్యత్తులో బకాయిలు పేరుకుపోకుండా స్పష్టమైన అకడమిక్ షెడ్యూల్ ప్రకటించాలి

ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఉమా మహేశ్వర రావు, నరేందర్, రాకేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- **జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 27,(ప్రజా జ్యోతి)** జిల్లాలో జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26 నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుంచి డిజిటల్ జనగణన నమోదు కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో, సోమవారం కలెక్టర్ అంకిత్ తన నివాసంలో స్వయంగా స్వీయ గణన విధానంలో తన కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా స్వయంగా వివరాలను నమోదు చేసుకోవడం వల్ల ప్రజల సమయం ఆదా కావడంతో పాటు ఖచ్చితమైన సమాచారం నమోదు చేసే అవకాశం ఉంటుందన్నారు, జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ముందుగానే తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మే 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని, ఆ సమయంలో ఇప్పటికే స్వీయ గణన పూర్తి చేసిన వారు నమోదు సమయంలో పొందిన యూనిక్ ఐడీ నంబర్‌ను తెలియజేయాలని అన్నారు. స్వీయ గణన చేసిన ప్రతి ఒక్కరు తమకు వచ్చిన ఐడీ నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, తద్వారా ధృవీకరణ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండవచ్చని తెలిపారు. జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైందని పేర్కొంటూ, జిల్లా ప్రజలు బాధ్యతతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అంకిత్ కోరారు. జనాభా లెక్కల స్వీయ గణనలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సరైన సమాచారాన్ని అందించడంలో సహకరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు.

## ఎరువులు, విత్తన దుకాణాల బంద్

- **కంపెనీల ఏకపక్ష విధానాలకు వ్యతిరేకంగా నిరసన**

**పినపాక,ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** ఎరువులు, వితన కంపెనీల ఏకపక్ష విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరువులు, విత్తనాలు మరియు పురుగు మందుల దుకాణాలను మూసివేయాలని తెలంగాణ రాష్ట్ర ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. దీంతో పినపాక మండల వ్యాప్తంగా షాపులు మూతపడ్డాయి .ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ ఎరువుల సరఫరా సమయంలో కంపెనీలు అనవసరమైన ఇతర ఉత్పత్తులను (లింక్డ్ ప్రోడక్ట్స్) డీలర్లపై రుద్దుతున్నాయని, దీనివల్ల డీలర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గోపాలకృష్ణ, అగ్రికల్చర్ ఏవో వెంకటేశ్వర్లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దుర్గాప్రసాద్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.





## కుట్టుమిషన్ల పంపిణీకి శ్రీకారం

- **బీసీ మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కణితి రజిని**



**చర్ల, ఏప్రిల్ 27:(ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలో మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం శుభపరిణామమని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కణితి రజిని పేర్కొన్నారు.ఆమె మాట్లాడుతూ బీసీ మహిళలు, ఆడబిడ్డలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టుమిషన్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పథకం అమలు కోసం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ వేగంగా చర్యలు చేపడుతోందని తెలిపారు.ప్రతి నియోజకవర్గం నుంచి సుమారు వెయ్యి మంది అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ఆర్థికంగా వెనుకబడిన మహిళలను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా కుటుంబాల ఆదాయాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. కుట్టుమిషన్ల ద్వారా మహిళలు ఇంటి వద్ద నుంచే పనులు చేసుకునే అవకాశం లభిస్తుందని, దీని వల్ల వారికి స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలు మెరుగవుతాయని చెప్పారు. ముఖ్యంగా గృహిణులు, నిరుద్యోగ మహిళలు, చదువు మధ్యలో ఆగిపోయిన ఆడబిడ్డలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమని వివరించారు.ప్రభుత్వ నిర్ణయం వల్ల వేలాది కుటుంబాలకు ఆర్థికంగా చేయూత లభించడమే కాకుండా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే కీలక అడుగుగా మారుతుందని కణితి రజిని అభిప్రాయపడ్డారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ తరహా చర్యలు రాష్ట్రంలో సామాజిక–ఆర్థిక మార్పులకు దారితీయనున్నాయని తెలిపారు.

## సమాజంలో మీడియా పాత్ర కీలకం



**ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:** సమాజంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు అన్నారు. సోమవారం స్థానిక డిఎస్పి కార్యాలయంలో ఇల్లందు ప్రెస్ క్లబ్ పాకెట్ కార్డులను డిఎస్పి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి ఒక్క విషయాన్ని కులంకుశంగా ప్రజలకు తెలియజేసేదే మీడియా రంగం అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య మీడియార రంగం వారధిగా ఉంటుందని తెలిపారు. సమాజ మార్పులో మీడియా రంగం మరింత చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఇల్లందు ప్రెస్క్లబ్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాటేటి మధుబాబు, తాడూరి శేఖర్, కోశాధికారి గౌరీశెట్టి విజ్ఞాన్, ఉపాధ్యక్షుడు కల్లేపల్లి రవి, సహాయ కార్యదర్శి చాంద్ పాషా, గుగులోత్ రాజేష్, రిపోర్టర్లు బత్తుల రాధాకృష్ణ, సరికొండ ప్రసాద్, సాధనపల్లి నందు, ధరావత్ వీరన్న, అబ్బూరి డానియల్, గంట మహేందర్ రెడ్డి, జర్నలిస్ట్ లు పాల్గొన్నారు

## బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడి బర్త్ డే సెలబ్రేషన్స్



**దమ్మపేట, ఏప్రిల్.27(ప్రజాజ్యోతి ):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యన్. రామచంద్ర రావు పుట్టినరోజు సందర్భంగా బీజేపీ నియోజకవర్గ నాయకులు తంబళ్ల రవి ఆధ్వర్యంలో సోమవారం దమ్మపేటలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా పార్టీ నేతలు కేక్ కట్ చేసి రామచంద్ర రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ధార నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు గూడా ముత్యాల రావు, పూచి ప్రసాద్, సత్యనారాయణ, మహిళా నాయకులు కారం రత్నాకుమారి, ఆళ్ల సుజాత పాల్గొన్నారు..

## తేగడలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చర్ల , ఏప్రిల్ 27:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం తేగడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు దగం శ్రీనివాసరావు ముఖ్య నాయకులు, పార్టీ అభిమానుల సమక్షంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా దగం శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచ పటంలో నిలిపిన పార్టీ బిఆర్ఎస్ అని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పార్టీ పాత్ర కీలకమైందని అన్నారు. అనంతరం యువ నాయకుడు పాకలపాటి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ 26సంవత్సరాల పార్టీ ప్రస్థానంలో ఎన్నికలకు సంబంధం లేకుండా ప్రజల సంక్షేమం తెలంగాణ పునర్నిర్మాణం కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఇంటింటికి మంచినీళ్లు, రైతుబంధు, రైతు రుణమాఫీ, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు, రంజాన్ కానుక వంటి పలు సంక్షేమ పథకాల ద్వారా చరిత్ర సృష్టించిన పార్టీ బిఆర్ఎస్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్ముల మురళి, రామారావు, ఏడుకొండల మురళి, త్రినాథ్ రాజు, రాంప్రసాద్, శ్రీను, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, నరసింహారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం





**చర్ల, ఏప్రిల్ 27:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చర్ల బిఆర్ఎస్ మండల కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన లక్ష్యంతో పుట్టిన గులాబీ జెండా నేడు తెలంగాణ అభివృద్ధికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయని తెలిపారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్ల నిబద్ధత, ఐక్యత ఉంటే బిఆర్ఎస్ మరింత శక్తివంతమవుతుందని స్పష్టం చేశారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నదని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోందని విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కే.సి.ఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కో–కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, సీనియర్ నాయకులు ఎస్డీ అజీజ్, పంజా రాజు, గొర్ల రాజబాబు, యడ్ల రామదాసు, మెంతుల నాగరాజు, బుల్లెబ్బాయి , దుబ్బా సమ్మయ్య, తోటపల్లి మాధవరావు, బీసీ సెల్ అధ్యక్షుడు గోరింట్ల వెంకటేశ్వరావు, ఎస్టీ సెల్ సెక్రటరీ కారం కన్నారావు, యూత్ అధ్యక్షుడు అంబోజి సతీష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంబత్తి రాము, సర్పంచ్ లు బెండబోయిన సుహాసిని, కుంజా కమల, పాసిగంటి సంధ్య, ఎస్సీ సెల్ నాయకులు అలవాల కృష్ణ, కనుకు వీరభద్రం, యూత్ నాయకులు ఎన్నమూరి సృజన్, గాదంశెట్టి కిషోర్, కుక్కడపు సాయి, సిద్ధ కిరణ్, మనిగల సాంబ, బెండబోయిన కేశవరావు, చెనుమల్ల వంశీ, రాట్నాల శ్రీరామ్మూర్తి, సాంబశివరావు , బిఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య పురుషోత్తపట్నం భూముల్లో వ్యవసాయ పనులకు దేవస్థానం సానుకూలత

- గత పదేళ్ల ఆక్యుపేషన్ చార్జీలు రైతులు చెల్లించాలని ఆదేశం
- వ్యవసాయ భూముల్లో బోర్లువేయడం, సాగుకు అనుమతించిన భద్రాద్రి దేవస్థానం ఈవో



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి,** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంకు చెందిన ఏపీలోని యటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్న భద్రాద్రి రామయ్య భూముల్లో ఇప్పటికే వ్యవసాయం సాగు చేసుకుంటున్న రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దేవస్థానం సానుకూల నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి దేవస్థానం చరిత్రలో తొలిసారి ఆక్రమణదారులకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం సంచలనంగా మారింది. దేవస్థానం, పురుషోత్తపట్నం గ్రామ రైతుల మధ్యలో దశాబ్దాలు కాలంగా జరుగుతున్న పరిణామాలు అన్నిటిని ప్రస్తుత ఈవో దామోదర్ సానుకూలంగా పరిష్కరించారని పురుషోత్తపట్నం గ్రామస్తులు తెలిపారు. అలాగే పురుషోత్తపట్నం రామలయ భూముల్లో వ్యవసాయం చేస్తున్న గ్రామ రైతులు గత సంవత్సరాలుగా కట్టకుండా ఆగిపోయిన ఆక్యుపేషన్ చార్జెస్ ని తక్షణమే చెల్లించాలని ఆదేశించారు. దీంతో పలువురు రైతులు సోమవారమే ఆక్యుపేషన్ చార్జీలు చెల్లించగా కొందరు రైతులు ఆక్యుపేషన్ చార్జీలు చెల్లించేందుకు కొంత సమయం అడిగారు. అలాగే ఆ భూములను వారే వ్యవసాయం చేసుకునేలా, బోర్లు వేసుకోవడానికి అనుమతి ఇస్తున్నట్లు రైతులతో ఈవో పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారికి సమస్య లేకుండా, దేవస్థానానికి ఆక్యుపేషన్ చార్జెస్ ను కట్టించగలిగిన ప్రస్తుత ఈవో దామోదర్ రావు ను పురుషోత్తపట్నం గ్రామస్తులు పుష్పగుచ్చం ఇచ్చి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పురుషోత్తపట్నం రైతులు మాట్లాడుతూ గతంలో ఉన్న పలువురు దేవస్థానం ఈవోలు ఏనాడు కూడా రైతులను పిలిపించి వారి యొక్క సమస్యలు వినే ప్రయత్నం కూడా చేయలేదని, కానీ ప్రస్తుత ఈవో దామోదర్ రావు మాత్రం రైతుల యొక్క సమస్యలను, దేవస్థానం నకు కూడా ఇబ్బంది లేకుండా చేసినందుకు ఆయనకు పురుషోత్తపట్నం రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డీజిల్ పెట్రోల్ కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు

- వేల్పుల భాస్కర్



**సుజాత నగర్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 27 :** గత కొన్ని రోజులుగా డీజిల్ పెట్రోల్ కొరతతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆటో సంఘం రాష్ట్ర నాయకులు వేల్పుల భాస్కర్ అన్నారు, ప్రజా జీవితంలో నిత్యవసర వాటిలో డీజిల్ పెట్రోల్ ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని, ఇంధనం సరిగా అందుబాటులో లేకపోతే ప్రజామనుగడ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంటుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు, రైతులకు కూడా డీజిల్ లేకపోవడం వలన వ్యవసాయ పనులు కూడా జరిగే పరిస్థితి లేదని, ఏ పెట్రోల్ బంక్ దగ్గరికి వెళ్లినా నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయని, అదునుగా భావించిన దళారీ వ్యవస్థ అధిక మొత్తంలో ట్యాంకుల ద్వారా తీసుకువెళ్లి అత్యధిక రేట్లకు విక్రయిస్తున్నారని తెలిపారు, దీని విషయంలో సంబంధిత అధికార యంత్రాంగం వెంటనే స్పందించి దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేయాలని కోరారు, డీజిల్ పెట్రోల్ గ్యాస్ ను జీఎస్టీ పరిధిలోకి తేవాలని అలా తేవడం వలన వినియోగదారులకు సగం ధరకే అవి అందుతాయని, బండి నడవకపోతే ప్రజా బతుకు బండి కూడా ఆగుతుందని, అలా జరిగితే ప్రభుత్వానికి ప్రజలలో వ్యతిరేకత తప్పదని, ఇంధనం సప్లై విషయంలో జరుగుతున్న జాప్యానికి కారణం అధిక మొత్తంలో రేట్లను పెంచటానికేనా అని ప్రజలలో అపోహలు వస్తున్నాయని, అవి తొలగాలంటే పాలకులు వెంటనే సరిపడ ఇంధనాన్ని వాహనదారులకు రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.

# భద్రాద్రి జిల్లాలో ఇంధన సంక్షోభం

- 'నో స్టాక్' బోర్డులతో బంకులు వెలవెల
- ప్రజలు, రైతులు, రవాణా రంగం తీవ్ర ఇబ్బందులు





**కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. జిల్లా వ్యాప్తంగా అనేక పెట్రోల్ బంకుల వద్ద "నో స్టాక్" బోర్డులు దర్శనమిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు, అశ్వారావుపేట తదితర ప్రాంతాల్లో ఇంధనం కోసం ప్రజలు గంటల తరబడి బంకుల వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని బంకుల్లో పరిమితంగా మాత్రమే ఇంధనం అందించడంతో కార్లు, ఆటోలు, లారీలు, ట్రాక్టర్లు కిలోమీటర్ల మేర బారులు తీరుతున్నాయి. "ఈరోజు దొరికితే రేపు దొరకకపోవచ్చు" అన్న భయంతో వాహనదారులు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో ఒక్కసారిగా డిమాండ్ పెరిగి పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఇక జిల్లాలోని కొన్ని పెట్రోల్ బంకులకు ఆయిల్ కంపెనీల నుంచి లోడ్ చేరుతుందనే సమాచారం తెలిసిన వెంటనే వాహనదారులు, రైతులు పెద్దఎత్తున అక్కడికి చేరుకుంటున్నారు. దీంతో ఆయా బంకుల వద్ద కిలోమీటర్ల మేర వాహనాల క్యూలు కనిపిస్తున్నాయి. కొందరు గంటల తరబడి వేచి ఉండి చివరకు పరిమిత మోతాదులో మాత్రమే పెట్రోల్, డీజిల్ పొందుతున్నట్లు చెబుతున్నారు.

### »» రైతులకు రెట్టింపు భారం///

జిల్లాలో ప్రస్తుతం వ్యవసాయ పనులు వేగంగా సాగుతున్న తరుణంలో డీజిల్ కొరత రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తోంది. వరి కోతలు, భూముల మెరక పనులు, ట్రాక్టర్ల వినియోగం, నీటి మోటార్ల నిర్వహణకు డీజిల్ అత్యవసరంగా అవసరమవుతోంది. అయితే బంకుల్లో సరిపడా డీజిల్ లభించకపోవడంతో కొంతమంది రైతులు బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించాల్సి వస్తోందని సమాచారం. లీటరుకు అదనంగా రూ.10 నుంచి రూ.20 వరకు వసూలు చేస్తూ కొంద రు దళారులు అక్రమంగా డీజిల్ విక్రయి స్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఒక్కో ఎకరానికి వ్యవసాయ ఖర్చు గణనీయంగా పెరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### »» రవాణా రంగంపై తీవ్ర ప్రభావం///

ఇంధన కొరత ప్రభావం రవాణా రంగంపైనా స్పష్టంగా కనిపిస్తోంది. ఆటోలు, ప్రైవేట్ ట్రావెల్స్, లారీలు, వ్యాన్లు పరిమితంగా మాత్రమే నడుస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు సమయానికి చేరుకోలేక అవస్థలు పడుతున్నారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ, "రోజూ వాహనం నడిపితేనే కుటుంబం గడుస్తుంది. గంటల తరబడి క్యూలో నిలబడి కూడా పూర్తి స్థాయిలో డీజిల్ దొరకడం లేదు" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### »» సెలవుల వేళ ప్రజలకు తిప్పలు///

వేసవి సెలవుల నేపథ్యంలో కుటుంబాలతో కలిసి ప్రయాణాలు చేయాలనుకున్నవారికి కూడా ఇంధన కొరత పెద్ద సమస్యగా మారింది. పలు ప్రాంతాల్లో ప్రైవేట్ వాహనాలు నిలిచిపోవడంతో పర్యాటక ప్రదేశాలకు వెళ్లే వారి సంఖ్య తగ్గినట్లు తెలుస్తోంది.

### »» సరఫరాలో అంతరాయం కారణమా///

జిల్లాలో మొత్తం 80కి పైగా పెట్రోల్ బంకులు ఉండగా, ఆయిల్ కంపెనీల నుంచి సరఫరా ఆలస్యం కావడం, అడ్వాన్స్ చెల్లింపుల నిబంధనలు, రవాణా సమస్యలు కొరతకు కారణమని డీలర్లు చెబుతున్నారు. కొన్ని బంకులకు రోజుకు పరిమిత కోటా మాత్రమే కేటాయిస్తున్నారని సమాచారం.

### »» అధికారుల అప్రమత్తత///

ఇంధన కొరత నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. పలు బంకులను పరిశీలించిన అధికారులు పరిస్థితిని సమీక్షించారు. అవసరమైన ఇంధన నిల్వలను జిల్లాకు తరలించేందుకు ఆయిల్ కంపెనీలతో చర్చలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. బంకుల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా బ్లాక్ మార్కెట్‌లో ఇంధనం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు, అత్యవసర సేవల వాహనాలకు ప్రాధాన్య క్రమంలో ఇంధనం అందించాలని బంకు యాజమాన్యాలకు సూచనలు జారీ చేసినట్లు తెలుస్తోంది.

### »» ప్రజల్లో పెరుగుతున్న ఆందోళన///

ఇంధన కొరత మరికొన్ని రోజులు కొనసాగితే జిల్లాలో రవాణా వ్యవస్థ, వ్యవసాయ రంగం, నిత్యావసర సరుకుల సరఫరాపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని జిల్లాకు అదనపు ఇంధన నిల్వలు కేటాయించాలని వివిధ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

## గిరిజనులు అందజేసే సమస్యలను సానుకూల దృక్పదంతో పరిష్కరించాలి

- భద్రాచలం ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజు



భద్రాచలం టౌన్, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి, ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి గిరిజన దర్బార్లో తమ సమస్యల గురించి విన్నవించుకోవడానికి వచ్చే గిరిజనుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. భద్రాచలంలోని ఐటీడీఏలో సోమవారం యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని యూనిట్ అధికారులకు ఆదేశించారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు పొడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వేసులుబాటు కల్పించుట కొరకు దరఖాస్తులు వచ్చాయన్నారు. ట్రైకార్ రుణాలు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు బోరు మోటార్ ఇప్పించుట కొరకు, పొడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు, నూతనంగా మత్స్యయ సొసైటీలు ఏర్పాటుకు దరఖాస్తులువచ్చాయన్నారు. సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, తమ పొలాలలో బోరు బావులు తవ్వించుటకు అనుమతి కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డి టి ఎల్ టి ఆర్ నాగేశ్వరరావు, పి వి టి జి అధికారి గన్యా నాయక్, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హౌసింగ్ ఏఈ హేమంత్, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత దృష్ట్యా వడదెబ్బ ఉపశమనం కోసం కూలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి







- సీజనల్ వ్యాధుల నివారణ – హెచ్‌పీవీ టీకాపై అవగాహనకు ప్రాధాన్యం
- జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 27,(ప్రజా జ్యోతి )** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల నేపథ్యంలో, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, తాగునీటి అందుబాటు, వడదెబ్బ నివారణ చర్యలు, అదేవిధంగా హెచ్‌పీవీ టీకాపై అవగాహన అంశాలపై కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించే చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రధాన రహదారులు, బస్ స్టాండ్లు, ప్రజా రద్దీ ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి చల్లటి తాగునీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వడదెబ్బ బాధితులకు ఉపశమనం కలిగేలా ప్రధాన కూడళ్లలో కూలింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, కూలర్లు, ఫ్యాన్లు, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు.

ఉపాధి హామీ పథకం పనిస్థలాల్లో కార్మికులకు తప్పనిసరిగా నీడ ఏర్పాటుకు షామియానాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ఆశా వర్కర్ల, పని ప్రదేశాలలో వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు సమృద్ధిగా నిల్వ ఉంచి, అవసరమైనప్పుడు వెంటనే ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో వేసవి జాగ్రత్తలపై విస్తృత ప్రచారం నిర్వహించి, తాగునీరు ఎక్కువగా తీసుకోవడం, మధ్యాహ్న సమయంలో బయట తిరగకపోవడం వంటి సూచనలు ప్రజలకు చేరవేయాలని తెలిపారు.

సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. డ్రైనేజీల శుభ్రపరచడం, నిల్వ నీరు తొలగించడం, చెత్త నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని అన్నారు . జూన్ నెలను యాంటీ మలేరియా మాసంగా, జూలై నెలను యాంటీ డెంగ్యూ మాసంగా నిర్వహిస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాలికల ఆరోగ్య రక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హెచ్‌పీవీ టీకాపై అపోహలు తొలగించి విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ టీకా 2006 సంవత్సరం నుంచే వినియోగంలో ఉందని, దీని భద్రత మరియు ప్రభావం అనేక అధ్యయనాల ద్వారా నిరూపితమైందని తెలిపారు.

మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ నివారణలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. 14 సంవత్సరాల లోపు బాలికలందరికీ సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఈ టీకా అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు తమ కుమార్తెలకు తప్పనిసరిగా టీకా వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీటి రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్డీవో మధు, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర పార్టీకి బానిసగా మారిన కమిషనర్

- కొత్తగూడెం కమిషనర్ నిర్లక్ష్యంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి గౌరవం కల్పించాలి : న్యాయవాది మారపాక రమేష్
- విగ్రహం చుట్టూ ఉన్న జెండాలు వెంటనే తొలగించాలి : భూపతి అశోక్ డిమాండ్

**కొత్తగూడెం, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి )** మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చుట్టూ రాజకీయ జెండాలు కట్టడం పై కొత్తగూడెం పట్టణంలో తీవ్ర వివాదం రేగింది. వారం రోజులుగా కొనసాగుతున్న ఈ అంశంపై పలువురు నేతలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ మున్సిపాలిటీ కమిషనర్ స్పందించకపోవడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ విగ్రహాన్ని రాజకీయ వేదికగా ఉపయోగిస్తూ మహనీయుడిని అవమానిస్తున్నారనే ఆగ్రహం దళిత నేతల్లో వ్యక్తమవుతోంది. రాజకీయ పార్టీల జోక్యం కారణంగా ఈ విషయం క్రమంగా కుల విద్వేషాలకు దారి తీసే ప్రమాదం ఉందని పలువురు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విగ్రహం చుట్టూ కట్టిన జెండాలు రాజకీయ ప్రచార వేదికగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం కొత్తగూడెం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. రాజకీయ జోక్యం పెరుగుతున్న కొద్దీ పరిస్థితి ఉద్రిక్తత వైపు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

**పదవి బాధ్యతలు మరిచి ఎర్ర పార్టీ సేవలో కొత్తగూడెం కమిషనర్?**

కొత్తగూడెం మున్సిపాలిటీ కమిషనర్ వ్యవహారం పక్షపాతంగా ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు. విగ్రహం చుట్టూ రాజకీయ పార్టీలకు చెందిన తొరణాలు, జెండాలు కట్టడం వల్ల సామాజిక ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉన్నప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదులు చేసినా ఫలితం లేదు అనే భావన ప్రజల్లో పెరుగుతోంది. కమిషనర్ వైఖరి ఎర్ర పార్టీకి అనుకూలంగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



**డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి గౌరవం కల్పించాలి : న్యాయవాది మారపాక రమేష్**

ప్రఖ్యాత న్యాయవాది మారపాక రమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని రాజకీయ వేదికగా ఉపయోగించడం సరికాదని అన్నారు. జిల్లా సమికృతి కార్యాలయం లో జరిగిన గ్రీవెన్స్ లో కొత్తగూడెం మున్సిపాల్ కమిషనర్ నిర్లక్ష్య వైఖరిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాలకు స్ఫూర్తి కలిగిన మహనీయుడని ఆయన విగ్రహాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం తగదని పేర్కొన్నారు. విగ్రహం చుట్టూ రాజకీయ జెండాలు కట్టడం ద్వారా కుల విద్వేషాలకు తావిస్తున్నారని, అధికారులకు తెలియజేసినా స్పందన లేకపోవడం విచారకరమని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల పరిస్థితి మరింత విషమించవచ్చని హెచ్చరిస్తూ జెండాలు కట్టిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే కమిషనర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహం చుట్టూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు. మారపాక రమేష్‌తో పాటు ఆటో యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ కనకం సూరిబాబు, చదలవాడ సూరి, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దూడపాక శివప్రసాద్, హరి, తదితరులు ఉన్నారు.

**విగ్రహం చుట్టూ ఉన్న జెండాలు వెంటనే తొలగించాలి : భూపతి అశోక్ డిమాండ్**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చుట్టూ కట్టిన రాజకీయ జెండాలు, బ్యానర్లు వెంటనే తొలగించాలని భూపతి అశోక్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల విగ్రహాల వద్ద రాజకీయ జెండాలు కట్టడం సరికాదని స్పష్టం చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ వెంటనే జెండాలు తొలగించి విగ్రహానికి గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ వివాదంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారుల నుంచి స్పందన రాకపోతే ఆందోళనలు చేపట్టే అవకాశముందని హెచ్చరించారు.

## ఏఆర్ఎస్సై కుటుంబానికి చెక్కు అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 ( ప్రజాజ్యోతి )**<జిల్లా ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ గుండెపోటుతో ఇటీవల మరణించిన ఏఆర్ఎస్సై ప్రకాశరావు కుటుంబానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రూ.1,00,000 విలువైన చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల్లో నిమగ్నమై ఉండే పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం తరఫున అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లా కార్యాలయ ఏవో మంజ్యా నాయక్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 27,(ప్రజా జ్యోతి )** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్, కొత్తగూడెం ఆర్డీవోతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు, ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు దుమ్ముగూడెం మండలం చిన్న కమలాపురం గ్రామానికి చెందిన పూనెం ముత్తయ్య తన తండ్రి పేరు మీద ఉన్న పట్టాదారు భూమిలో 5.48 సెంట్లు తన పేరుమీదకు మార్పిడి చేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. చలాన్ కట్టినప్పటికీ పట్టా మంజూరు కాలేదని చేసిన దరఖాస్తు పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం సంబంధిత సి సెక్షన్ సూపరింటెండెంట్‌కు ఎండార్స్ చేశారు. పాల్వంచ 44వ డివిజన్ గాంధీనగర్‌కు చెందిన వీరమల్ల దుర్గారాణి ఇంటి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, తాను డిగ్రీ , ఐటీఐ పూర్తి చేసిన నేపథ్యంలో ఉపాధి కల్పించాలని కోరుతూ చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఉపాధి కల్పనాధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన కృష్ణ తన ఆధీనంలో ఉన్న 8 ఎకరాల భూమిలో 2016లో 6 ఎకరాలు, ఇటీవల మిగిలిన 2 ఎకరాలు ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని, జీవనాధారం కోల్పోయానని వాపోయారు. తనకు భూమి తిరిగి ఇవ్వాలని కోరుతూ చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి పాల్వంచ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ )కు ఎండార్స్ చేశారు. భద్రాచలం పట్టణానికి చెందిన నొల్లి గోవిందమ్మ (భర్త: నొల్లి ప్రసాద్ ) గత 25 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, ఇప్పటివరకు సొంత ఇల్లు లభించలేదని తెలిపారు. తన భర్త 89% అంగవైకల్యంతో బాధపడుతున్న నేపథ్యంలో గృహం మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి హౌసింగ్ పీడీకి ఎండార్స్ చేశారు. కొత్తగూడెం విద్యానగర్ కాలనీ 5వ వార్డుకు చెందిన లంక లీలా వితంతు పెన్షన్ కోసం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వెరిఫికేషన్ పూర్తయ్యినా ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాలేదని తెలిపారు. కుటుంబ పోషణ భారంగా మారిందని పేర్కొంటూ త్వరగా వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరిన దరఖాస్తును కలెక్టర్ తగు చర్యల నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.